# హ్యాట్రిక్ పక్కా

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం



భూత్పూర్ : శేరిపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, నవంబర్ 12 : గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలు కారుగుర్తుకు ఓటు వేసి పార్టీకి పట్టం కడుతారని, బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం పక్కా అని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే మున్సిపాలిటీ పరిధి లోని శేరి పల్లిలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూడాలన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను సమాన దృష్టితో చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

### 'ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపించాలి'

అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప కోరారు. ఆదివారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని శేరిపల్లిలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఎంత కష్టపడ్డాడో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కూడా అంతే కష్టపడుతున్నట్లు తెలిపారు. కారుగుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చాల మంచి వ్యక్తి, నిత్యం ప్రజల కోసం కష్టపడే మానవతావాది అన్నారు. భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూ ర్ బస్వరాజ్‌గౌడ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, వసంతా గోపాల్, ముడా డైరెక్టర్లు చంద్రశేఖర్‌గౌడ్, సాయిలు, మాజీ ఎంపీపీ చంద్రమౌళి, మా జీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, సత్యనారాయణ, నాయకులు సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లోకి వలసలు

- ఒక్కరోజే దాదాపు 350మంది
- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, నవంబర్ 13 : అసెంబ్లీ ఎన్నికల ముందుకు బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఇంట్లో కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో దుప్పల్లి, మీనిగోనిపల్లి, దేవరకద్ర మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలను దాదాపు 150మందిని బీఆర్ఎస్ పార్టీలో చేశారు. వీరిలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాలచందర్‌గౌడ్ ఉన్నారు. భూత్పూర్ మండలానికి చెందిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, నర్సింహతోపాటు 150మంది, మూసాపేట మండలంలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన యాదవులు 50మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో వలసలు వస్తున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 55ఏండ్లల్లో చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం తొమ్మిదన్నర ఏండ్ల చేయడంతో ఆకర్శితులై బీఆర్ఎస్‌లోకి వస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మూడా డైరెక్టర్లు చంద్రశేఖర్ గౌడ్, సాయిలు, కోఆప్షన్ అజీజ్, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణ గౌడ్, నాయకులు గోప్లాపూర్ సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.



దేవరకద్ర : గోపన్‌పల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



కొత్తకోట : బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు

### అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 13 : దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ అడ్డాకుల, మూసాపేట మండలాల్లో ఆ పార్టీ శ్రేణులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఆదివారం, సోమవారం అడ్డాకులతోపాటు కాటవరం, గుడిబండ, శాఖాపూర్, కందూరు, పొన్నకల్, రాచాల, తిమ్మాయిపల్లి, తిమ్మాయిపల్లి తండాల్లో, మూసాపేట మండల కేంద్రంతోపాటు సంకలమద్ది, వేములు, జానంపేట, పొల్కంపల్లి, చక్రాపూర్, నందిపేట, అచ్చాయిపల్లి, తుంకినీపూర్, సంకలమద్ది, కొమిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.

### కొత్తకోటలో..

కొత్తకోట, నవంబర్ 13 : ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్ మాట్లాడుతున్న తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధిస్తారని వారన్నారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ఎంపీపీ గుంతమౌనిక, కౌన్సిలర్లు సంధ్య, పద్మ, కొండారెడ్డి, రాములుయాదవ్, రామ్మోహన్‌రెడ్డి, ఖాజ మైనొద్దీన్, తిరుపతయ్య, నాగన్నసాగర్, సుజాత, మిసేక్, వహీద్ పాల్గొన్నారు.

### దేవరకద్రలో..

దేవరకద్ర, నవంబర్ 13 : బడుగు బలహీన వర్గాల అభివృద్ధే బీఆర్ఎస్ ధేయ్యమని ఎంపీటీసీ ఆంజనేయులు అన్నారు. సో మవారం మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్త లు ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి మరోసారి కారుగుర్తుకు ఓటు వేసి పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, శ్రీనివాసులు, యాదగిరి, ఎర్రన్న పాల్గొన్నారు.

### మదనాపురంలో..

మదనాపురం, నవంబర్ 13 : తెలంగాణలో, దేవరకద్ర నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎమ్మె ల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పర్యటను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి, జెడ్పీటీసీ కృష్ణయ్య, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగన్నయాదవ్, ప్రచార కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి ఉన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు

కొత్తకోట, నవంబర్ 13 : మండలంలోని పాలెం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో దేవన్న, నరేందర్, పరందాములు, కరుణాకర్, బాలరాజు, రామచారి, వెంకటేశ్, మహేశ్, రవి, సురేశ్‌తోపాటు మరో 50మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



మదనాపురం : మ్యానిఫెస్టోతో బీఆర్ఎస్ నాయకులు



జానంపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు



మూసాపేట : అడ్డాకులలో ప్రచారం చేస్తున్న నాయకులు

## ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

దేవరకద్రరూరల్(చిన్న చింతకుంట), నవంబ ర్ 13 : ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా పోలీసులు వచ్చిపోయే వాహనాలను ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. సోమవారం చింతకుంట మండలం లాల్‌కోట చౌరస్తా వద్ద నిర్వహి ంచిన తనిఖీల్లో కౌకుంట్ల గ్రామానికి చెందిన కరుణాకర్‌రెడ్డి నుంచి ఎలాంటి ఆధారాలు లేని రూ.ల క్ష స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై శేఖర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మూసాపేట, నవంబర్ 13 : ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని లారీ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలైన ఘటన చోటుచేసుకున్నది. ఎస్సై శ్రీనివాసులు కథనం మేరకు అడ్డాకుల మండలం పోన్నకల్ గ్రామానికి చెందిన ఆంజనేయులు మూసాపేట మండలంలోని జానంపేట విశ్వభారతీ పాఠశాలలో బస్సు డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. సోమవారం మహబూబ్‌నగర్‌కు వెళ్లి పోన్నకల్ గ్రామానికి తిరుగు ప్రయాణమయ్యాడు. కొమిరెడ్డిపల్లి గ్రామ జాతీయ రహదారిపైకి రాగానే వెనక వైపు నుంచి వచ్చిన లారీ ఢీ కొట్టింది. దీంతో ఆంజనేయులుకు తీవ్ర గాయాలు కాగా అతడిని జిల్లా దవాఖానకు తరలించినట్లు తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

హన్వాడ, నవంబర్ 13 : చెంచుకాలనీలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈనెల 30వ తేదీన ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు సంజయ్‌కుమార్, ఎన్నికల పోలీస్ పరిశీలకురాలు కరుణాగరన్ అన్నారు. సోమవారం మండలంలోని చెంచుకాలనీలో జిల్లా ఎన్నికల పర్యవేక్షణ అధికారి, జిల్లా పోలీ స్ శాఖ పర్యవేక్షణ అధికారి పర్యటించారు. ఎన్నికలపై పలు వివరాలను చెంచులను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా మీమ్ములను ఇబ్బంది పెడితే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. 80ఏండ్లుపై బడిన వారికి ప్రత్యేక ఏర్పాటు చేశామన్నారు. పోలీంగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాటు చేశారన్నారు. వీరి వెంట ఎంపీడీవో ధనుంజయగౌడ్, సర్పంచుల బాలకిష్టారెడ్డి, ఆర్ఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై రవినాయక్ ఉన్నారు.

## నిబంధనలు పాటించాలి

మహబూబ్‌నగర్/దేవరకద్ర, నవంబర్ 13 : ఎన్నికల నియమనిబంధనలను తప్పకుండ పాటించాలని ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని తనిఖీ చేశారు. చేపట్టాల్సిన, చేసిన పనులను ప్రత్యేకంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులకు పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. స్క్రూట్నీ కార్యక్రమానికి నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు హాజరుకావడం జరిగింది. దేవరకద్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సోమవారం దేవరకద్ర నియోజకవర్గ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా, పోలీస్ పరిశీలకురాలు ఇళక్కియా కరునాగరన్ అభ్యర్థుల నామినేషన్ పత్రలను సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ఉన్నారు.

## కందూరులో న్యాయమూర్తి పూజలు

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 13 : కందూరు రామలింగేశ్వరస్వామికి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రవికుమార్ కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ కమిటీ తరపున ఘనస్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారికి అభిషేకం, అర్చనలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని సత్కరించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రమేశ్‌గౌడ్, పాలకమండలి సభ్యులు చంద్రమౌళి యాదవ్, నక్క రమేశ్‌యాదవ్, లక్ష్మయ్య, శ్రీశైలం చారి, బీవీ రాజు పాల్గొన్నారు.

## యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

పాలమూరు, నవంబర్ 13 : విద్యా, ఉద్యోగ రంగాల్లో ప్రతిభ కనబరిచిన యాదవ సామాజిక వర్గ విద్యార్థులకు, అభ్యర్థులకు యాదవ విద్యావంతుల వేదిక మహబూబ్‌నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలు అందజేయనున్నట్లు యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు అంజన్నయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణయాదవ్ తెలిపారు. వివరాలకు 9985880205, 9492814871లను సంప్రందించాలని కోరారు.